తేదీ: డిసెంబరు 26, 2013

# రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు ఫేస్ బుక్ లో వ్రాసిన అంశం

గుజరాత్ ప్రభుత్వం ఒకరి గుప్త విషయాలపై పరిశోధన జరిపిందని వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం విచారణ కమిషన్ ను వేసినట్టు ప్రకటించింది. ఈ చర్య రాజకీయ దురుద్దేశంతో చేసినది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చవిచూసిన ఓటమి నుండి ఇంకా గుణపాఠం నేర్చుకోలేదు. అది నరేంద్ర మోడీపై దాని పోరాటాన్ని రాజకీయంగా కాకుండా, పరిశోధక సంస్థల ద్వారా, లేక విచారణ కమిషన్ల ద్వారా కొనసాగిస్తూ ఉన్నది.

గుజరాత్ ప్రభుత్వం ఈ విషయంపై ఇప్పటికే ఒక విచారణ కమిషన్ ను వేసింది. అదే విషయంపై, ఇది పలు రాష్ట్రాలకు సంబంధించిన విషయం అనేనెపంతో అలాంటి కమిషన్ నే వేయడం ఆధారం లేని పని. ఈ చర్య చట్టపరంగా నమ్మదగినది కాదు, అందువలన ఈ చర్యను సవాలు చేయవచ్చు. ఈ చర్యను చట్టపరంగా సవాలు చేస్తారని అనుకొంటున్నాను. ఈ కమిషన్ వేయడం అనేది రాజ్యాంగంలోని సంయుక్త పాలనా పద్ధతికి వ్యతిరేకం. ఇది రాష్ట్రాల పరిధిపై చేసే దురాక్రమణ.

ఈ చర్యకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో ఇతర ముఖ్య మంత్రులు కూడా పాల్గొంటారని ఆశిస్తున్నాను.

***